శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సన్నద్ధం

- యాత్రికులకు అనుకూలంగా ఏర్పాట్లు
- సిరిసిల్ల ఆర్డీవో లొలేవర్ రమేశ్
- ఉత్సవాలపై కో ఆర్డినేషన్ మీటింగ్


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రమేశ్

సిరిసిల్లటౌన్: శ్రీశాలక్షేత్రం వెంకన్న బ్రహ్మోత్సవాలకు సర్వం సన్నద్ధం చేయాలని ఆర్డీవో లొలేవర్ రమేశ్ అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో దేవాదాయ, మున్సిపల్, ఫైర్‌శాఖ, పోలీస్, వైద్యారోగ్యం తదితర శాఖల అధికారులతో కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 19 వరకు 12రోజులు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. ఉత్సవాల నిర్వహణతో పాటు శ్రీవారి దర్శనానికి వచ్చే యాత్రికులకు సకల వసతులు కల్పించాలని ఆదేశించారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రం, నీటి వసతి, శానిటేషన్ పనులు, తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులతో చర్చించారు. అనంతరం బ్రహ్మోత్సవాల పోస్టర్లు కరపత్రాలు ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్, టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఆలయ ఈవో మారుతిరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సిరిసిల్ల మత్స్యకారులకు శిక్షణ


చేపలకు ఇంజక్షన్ వేసే పద్ధతిని వివరిస్తున్న శాస్త్రవేత్తలు

కూసుమంచి: ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరులోని పీవీ నర్సింహారావు మత్స్య పరిశోధనా కేంద్రంలో సిరిసిల్ల జిల్లా మత్స్య సహకార సంఘాల సభ్యులకు బుధవారం శిక్షణ ప్రారంభమైంది. మూడు రోజులపాటు కొనసాగే ఈ శిక్షణలో పాలేరు పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... మత్స్యకారులు ఆధునిక విధానాలపై అవగాహన పెంచుకొని మెరుగైన దిగుబడి సాధించాలని సూచించారు. అనంతరం శాస్త్రవేత్త రవీందర్ చేపలకు సోకేవ్యాధులు, నివారణ చర్యలు, ఇంజక్షన్ వేసే విధానంపై అవగాహన కల్పించారు.

ఎంఈవోల నియామకం

సిరిసిల్ల ఎడ్యుకేషన్: జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులను నియమించినట్లు జిల్లా విద్యాధికారి రమేశ్ బుధవారం తెలిపారు. జిల్లాలోని సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలుగా అదనపు బాధ్యతలను కేటాయించినట్లు పేర్కొన్నారు. సిరిసిల్ల ఎంఈవోగా దూస రఘుపతి, తంగళ్లపల్లి భూక్య రాజు, కోనరావుపేట ఎం.మురళీనాయక్, ఎల్లారెడ్డిపేట జి.కృష్ణహరి, వీర్నపల్లిలో తుమ్మ శ్రీనివాస్, గంభీరావుపేట ఎస్.గంగారాం, ముస్తాబాద్ కె. రాజిరెడ్డి, ఇల్లంతకుంట శ్రీనివాస్, బోయినపల్లి శ్రవణ్‌కుమార్, వేములవాడ భూక్య బన్నాజీ, వేములవాడరూరల్ ఎల్.కిషన్, చందుర్తి వి.వినయ్‌కుమార్, రుద్రంగి ఎస్. రామకృష్ణ ఎంఈవోలుగా నియామకమయ్యారు.

ఏఎంసీ చైర్‌పర్సన్‌ను కలిసిన డైరెక్టర్లు


ఏఎంసీ చైర్‌పర్సన్ స్వరూపతో డైరెక్టర్లు

తంగళ్లపల్లి: సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఇటీవల నియామకమైన వెలుముల స్వరూపను బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో ఏఎంసీ డైరెక్టర్లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా స్వరూప–తిరుపతి రెడ్డి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు పొన్నాల పర్శరాములు, అరెపల్లి బాలు, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, గుగ్గిళ్ల భరత్ గౌడ్, చెన్నమనేని ప్రశాంత్, కొత్త రవి, మిరాల శ్రీనివాస్, మనోజ్, విక్కి తదితరులు పాల్గొన్నారు.


108లో ప్రసవం



వీర్నపల్లి: మండలంలోని బంజరు గ్రామానికి చెందిన భూక్య శిల్పకు మంగళవారం అర్ధరాత్రి పురిటినొప్పులు రావడంతో 108కు సమాచారం ఇచ్చారు. సి బ్బంది సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరస్తుండగా వెంకటాపూర్ రాగానే అంబులెన్స్‌లోనే ప్రసవించింది తల్లీ కూతుళ్లు క్షేమంగా ఉండడంతో చికిత్స కోసం సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఇల్లంతకుంట : మండలంలోని సిరికొండకు చెందిన పోతురాజు అనితకు పురిటినొప్పులు రాగా 108 సిబ్బందికి ఫోన్‌చేశారు. సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా రామాజీపేట గ్రామం తర్వాత ప్రసవించింది. జిల్లా ఏరియా ఆస్పత్రిలో చేర్పించగా తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు

తహసీల్దార్‌కు వినతి



వేములవాడరూరల్: గ్రామాల్లో పనిచేసిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారి వారసులు తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని పలువురు వీఆర్‌ఏలు 61 ఏళ్లు దాటిన వారి వారసులు ఇప్పటికీ సేవలు అందిస్తున్నారని, అలాంటి వారిని గత ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జీవో జారీచేసిందని, రాష్ట్రంలో 3,797 మంది 61 ఏళ్లు దాటిన వీఆర్‌ఏల వారసులు ఉన్నారని, అలాంటివారికి అవకాశం కల్పించాలని వినతిపత్రంలో కోరారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు శ్రమించాలి


వేములవాడ: విద్యార్థినులకు బ్లాంకెట్స్ అందించిన ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి

వేములవాడ: విద్యార్థినులు, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలని, ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని చదవాలని ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి సూచించారు. పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించిన చలికాలంలో ఇబ్బందులు పడకుండా మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా లక్ష్య సాధనకు శ్రమించాలన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా 8712656425 లేదా 100కు సమాచారం అందివ్వాలన్నారు. టౌన్ సీఐ వీరప్రసాద్, ఎస్సై అంజయ్య, మై వేములవాడ ట్రస్టు ప్రతినిధులు మధు మహేశ్, రఫీక్, రాజేందర్, సాయికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చందుర్తి: నిరుపేద కుటుంబానికి అండగా నిలిచేందుకు మల్యాల గ్రామాభివృద్ధి కమిటీ దుబాయ్ గ్రూపు సభ్యులు పంపించిన ఆర్థికసాయాన్ని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి చేతులమీదుగా అందజేశారు. గ్రామానికి చెందిన బంటు రవి ఇళ్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయింది. దుబాయ్ గ్రూపు సభ్యులు తమవంతు సాయంగా రూ.20 వేలు పంపగా ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. గ్రామ యువకులు, దుబాయ్ గ్రూపు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ


శిక్షణలో పాల్గొన్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్ల బాబు జగ్జీవన్ రాం వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ నిర్వహించారు. పుట్టగొడుగుల పెంపకంతో నిరంతరం ఆదాయం ఉంటుందన్నారు. కళాశాలలో తక్కువ రుసుముతో ఆయిస్టర్, మిల్కీ పుట్ట గొడుగుల సాగుశిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగినవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డైరెక్టర్ రాజేందర్ తెలిపారు.

నారాయణరెడ్డికి నివాళి


నివాళి అర్పిస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి జర్నలిస్టు నిమ్మ బాల్‌చందర్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి ఇటీవల మృతిచెందాడు. బుధవారం దశదిన కర్మ సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కనిమేని చక్రధర్‌రెడ్డి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సిరిసిల్ల అర్బన్: పట్టణ పరిధిలోని సర్దాపూర్‌లో ఇనుకొండ రజిత సతీశ్‌కు మంజూరైన రూ.28,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకుల బుధవారం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, కిరణ్, తదితరులున్నారు.

ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలి


బోయినపల్లి: హ్యాండ్‌పంప్ వినియోగంపై శిక్షణ

బోయినపల్లి: గ్రామాల్లో ప్రజలకు రక్షిత మంచినీరు అందేలా చూడాలని జెడ్పీ సీఈవో వినోద్ పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల పంప్ ఆపరేటర్లకు గ్రామ మంచినీటి సహాయకులుగా నీటి సరఫరాకు సంబంధించిన శిక్షణ శిబిరాన్ని మండలకేంద్రంలోని రైతువేదికలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరా సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శిక్షణ నాలుగు రోజుల పాటు జరుగనుండగా, మొదటి రోజు హ్యాండ్ పంప్ వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ అభిషేక్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బీమా జయశీల, డీఈఈ ప్రేమ్‌చంద్, ఎంపీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: గ్రామ పంచాయతీల్లో పనిచేసే మంచినీటి సహాయకులతోనే ప్రజలకు సురక్షిత నీరు అందుతుందని మండల ప్రత్యేకాధికారి లత అన్నారు. మండల పరిషత్‌లో ముస్తాబాద్, గంభీరావుపేట మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ సహాయకులకు మూడు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. తాగునీటి వ్యవస్థపై పంచాయతీ సహాయకులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకాధికారి కోరారు. చేతి పంపులు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్లు, నల్లాలు, మోటార్లు తదితర వ్యవస్థలపై ఇన్‌స్ట్రక్టర్లతో శిక్షణ ఇస్తున్నామన్నారు. డీఈ రామ్, ఇన్‌చార్జి ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో బీరయ్య, ఇన్‌స్ట్రక్టర్లు, సహాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● స్థానికులకే రేషన్ డీలర్‌షిప్ ఇవ్వాలి

సిరిసిల్లటౌన్: తమ వార్డు పరిధిలోని రేషన్ షాపును స్థానికులకే డీలర్‌గా నియమించాలని బీజేపీ ఫ్లోర్ లీడర్, పదో వార్డు కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం సిరిసిల్ల ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా చేపట్టి మాట్లాడారు. ముష్టిపెల్లిలోని చౌకధరల దుకాణాన్ని స్థానికేతరులకు కేటాయించడం సరికాదన్నారు. అర్హత గలిగిన స్థానికులైన ఇద్దరు యువకులు ఉన్నారని వారికే సదరు షాపును కేటాయించాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఆర్డీవో ఆఫీసులో అందించారు.

● పాఠశాలకు బీరువా వితరణ

సిరిసిల్ల ఎడ్యుకేషన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు పాఠశాలకు రాధా మధు షాపింగ్ మాల్ నిర్వాహకులు రాజూరి వాసు దేవరాయులు రూ.10 విలువైన బీరువా బహూకరించారు. ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి, ఉపాధ్యాయులు గుండెల్లి రవీందర్, శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమా,బైరి వాణిశ్రీ, కడార్ల కల్పన, ఉత్తమ్ విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

● నగరి ప్రీతంను కలిసిన నాయకులు

సిరిసిల్లటౌన్: రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంను బుధవారం సిరిసిల్ల కాంగ్రెస్ నేతలు కలిశారు. కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అయనను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కాంగ్రెస్ చేనేత సెల్ పట్టణ అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, నక్క నర్సయ్య, పురుషాని నాగరాజు తదితరులున్నారు.

● ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ముస్తాబాద్: మండలంలోని అవునూర్ మానేరు వాగునుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న అవునూర్‌కు చెందిన బత్తుల గణేశ్, కోల నితిన్, చిన్ని భానుచందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

● మద్యం మత్తులో ప్రమాదం

సిరిసిల్ల క్రైం: పట్టణంలోని గోపాల్‌నగర్ ఏరియాలో మద్యంమత్తులో ఓ వ్యక్తికి మెట్లమీద నుంచి పడి గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన శంకర్ మద్యంతాగి మెట్లమీద నుంచి కిందపడ్డాడు. దీంతో గాయాలుకావడంతో 108లో సిరిసిల్ల ఆస్పత్రికి తరలించారు.

● జయప్రదం చేయాలి

గంభీరావుపేట: ఈనెల 27న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 27న నిర్వహించ తలపెట్టిన హలో విద్యార్థి చలో మహాగర్జన సభకు విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కల్యాణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రచార పోస్టర్లను గంభీరావుపేటలో ఆవిష్కరించారు.

● డిగ్రీ కళాశాలలో ఓరియేంటేషన్

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల నిర్వహణ గురించి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మీ వివరించారు. డిగ్రీలో సెమిస్టర్ విధానం, పరీక్షల నిర్వహణ, కళాశాలలో నెలకొన్న సౌకర్యాల గురించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కళాశాలకు అనుబంధంగా ఉన్న వివిధ రకాల శాఖలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్, ఆంజనేయులు, ధర్మపురి, శ్రావణ్‌కుమార్, ఆది విష్ణు, వాణి, బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్, సుచరణ్, కృష్ణప్రసాద్, భార్గవి, దీపిక, మహేష్, రాములు, జగన్నాథం, ఫస్టియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

● భూమి పూజ

ఇల్లంతకుంట : మండలంలోని పెద్దలింగాపూర్‌లో అనంతగిరి పోచమ్మ దేవాలయ కమాన్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, సిరికొండ మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

● బీజేపీ సభ్యత్వ నమోదు

వీర్నపల్లి: మండలంలోని రంగంపేటలో 15వ బూత్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. మండల ప్రధానకార్యదర్శి తిరుపతి, సతీశ్, విద్యాసాగర్, శ్రీకాంత్, దర్శింగ్, పంబల రమేశ్, సతీశ్, కాషిరామ్, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని మల్లారెడ్డిపేటలో బుధవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర నాయకుడు కొక్కు దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదుకు గ్రామాల్లో అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. పరిశీలకులు మల్లారెడ్డి, నాయకులు రాంరెడ్డి, ఆంజనేయులు, సందీప్‌రెడ్డి, సత్యనారాయణ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రభుత్వ చర్యలు భేష్

తంగళ్లపల్లి: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రభుత్వం చక్కని చర్యలు తీసుకుంటోందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు మాట్లాడారు. డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈవో లను నియమించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వహామీ మేరకు సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని పెండింగ్‌లో ఉన్న డీఏలు చెల్లించాలని, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కోశాధికారి పర్కాల రవీందర్, జిల్లా కార్యదర్శి ఆడెపు శివకుమార్, ఎంఎస్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల బాధ్యులు నాగరాజు, సుధీర్, బాలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● హమాలీ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి

బోయినపల్లి: ప్రభుత్వం హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. మండలంలోని నీలోజిపల్లిలో బుధవారం ఆయన మాట్లాడారు. యాభై ఏళ్లు దాటిన హమాలీలకు రూ.5వేల పింఛన్, ఆరోగ్య భద్రత కార్డులు, రూ.5లక్షల ప్రమాద బీమా ఇవ్వాలన్నారు. గ్రామ హమాలీ సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఎర్ర నాగరాజు, రాములు, మల్లయ్య, కడుదుల రవి, నాగరాజు, యాదిరెడ్డి, రాయమల్లు, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

● పరిసరాల శుభ్రతపై కళాజాత

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం పరిసరాల శుభ్రతపై కళా ప్రదర్శన నిర్వహించారు. కార్మికవాడల్లో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. మున్సిపల్ వాహనాలకు ప్రజలు చెత్తను అందించాలని, పట్టణ స్వచ్ఛతను కాపాడాలని కోరారు. సాంస్కృతిక సారథి టీం లీడర్ ఎడ్మల శ్రీధర్‌రెడ్డి, శ్రీరాముల రామచంద్రం, శ్రీనివాస్, పర్శరాములు, వంతడ్పుల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

● సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన

తంగళ్లపల్లి: కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైద్రాబాద్ వారితో బుధవారం మండలంలోని తాడూర్ రైతు వేదికలో వరిలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులు, డీలర్లకు శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులు సునీత, వెంకట రెడ్డి మాట్లాడుతూ పురుగు మందుల వాడకం, విత్తనశుద్ధి ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు ఎన్‌పీఎస్ఎస్ మొబైల్ యాప్‌ను గురించి వివరించారు. కార్యక్రమంలో డీఏవో అఫ్జల్ బేగం, పీజేటీఎస్ఏయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.సతీష్, హొన్నప్ప గౌడ, స్వేత, ఏవో సందీప్, భవ్య, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

● ప్రొబెషనరీ ఎస్సైగా రాహుల్

ముస్తాబాద్: ముస్తాబాద్ ప్రొబెషనరీ ఎస్సైగా రాహుల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారని ఎస్సై గణేశ్ తెలిపారు. నూతనంగా ఎస్సైగా ఎంపికైన రాహుల్ ముస్తాబాద్ ఠాణాలో ప్రొబెషనరీ ఎస్సైగా శిక్షణ పొందుతారని పేర్కొన్నారు.

● విహారయాత్రకు విద్యార్థులు

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విహారయాత్రలో భాగంగా రంగంపేట బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. విజ్ఞాన యాత్రలో భాగంగా ప్రకృతి ప్రాముఖ్యత, చరిత్రకారుల ప్రాధాన్యత వివరించారు. ఉపాధ్యాయులు ఉమారాణి, ప్రేమ్ సాగర్, బలరాం నాయక్, మంజుల, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

● సన్మానం

వీర్నపల్లి: నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను సెస్ కార్యాలయంలో మండల సెస్ డైరెక్టర్ మల్లేశం సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, వైస్ చైర్మెన్ లక్ష్మన్, డైరెక్టర్లు మంజుల, చంద్రమౌళి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: ముస్తాబాద్–కొండాపూర్ గ్రామాల మధ్య రహదారి ప్రమాదకరంగా మారింది. నామాపూర్ మానేరు కెనాల్ వై జంక్షన్ నుంచి రాంరెడ్డిపల్లె వరకు సింగిల్ బీటీ రోడ్డు మలుపుతో ప్రమాదకరంగా ఉంది. వర్షాకాలంలో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలతో మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. – శీలం స్వామి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : పంచాయతీ కార్యదర్శి, రాజు, రాంరెడ్డిపల్లె : ఫోన్ నంబర్ 9441547045

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

సీఎం, డిప్యూటీ సీఎంను కలిసిన సిరిసిల్ల వ్యాపారి

సిరిసిల్ల: జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ యువ వ్యాపారి పుల్లూరి శ్రీకాంత్ సీఎం రేవంత్‌రెడ్డిని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలిశారు. మరో వేదికపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని కలిశారు.

విజయవంతం చేయాలి

సిరిసిల్ల అర్బన్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతిని విజయవంతం చేయాలని ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం పాఠ్యాంశాలలో సాయుధ పోరాట చరిత్రను చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 29వ తేదీన సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా నుంచి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు నిర్వహించే ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు రాములు, గుంటి వేణు, మూషం రమేశ్, రవి, వేణు, చంద్రమౌళి, ఎలగందుల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి


వినతిపత్రం ఇస్తున్న మాజీ సర్పంచులు

తంగళ్లపల్లి: గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, తాజా మాజీ సర్పంచులను ఆదుకోవాలని జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. మధు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను చెల్లించేలా చొరవ చూపాలని కోరారు. మాజీ సర్పంచ్ కొయ్యడ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంటపొలాలు సందర్శన


తడగొండలో పత్తిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త

బోయినపల్లి: మండలంలోని తడగొండలో రైతుల పంటపొలాలను జిల్లా ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్) శాస్త్రవేత్త, కో ఆర్డినేటర్ కే.మదన్‌మోహన్ రెడ్డి సందర్శించారు. పలువురు రైతుల వరిపొలాల్లో బ్యాక్టీరియా, తెగులు, పత్తి చేలలో మెగ్నీషియం, దాతులోపం గమనించి వాటి నివారణ పద్ధతులు, పిచికారీ చేయాల్సిన మందుల గూర్చి సూచించారు. ఎంఏవో ప్రణీత, సింగిల్‌విండో డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి, రావెప్ విద్యార్థులు లయ, మేఘన, మల్లీశ్వరి, అఖిల, శిరీశతో పాటు రైతులు ఉన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని పొత్తూరు తదితర గ్రామాలను మండల వ్యవసాయ అధికారి సురేశ్ రెడ్డి, విస్తరణాధికారి లలిత వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. ఎండుతెగులు, అగ్గి తెగులు సోకకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి సురేశ్‌రెడ్డి సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారి లలిత, పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి సన్నిధిలో బుధవారం భక్తుల సందడి కనిపించింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	18	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	04	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	12	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	19	448
పార్వతీపురం స్పెషల్	09	672
పార్వతీపురం సాధారణ	10	336


– వేములవాడ

కేకేపై వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్ల అర్బన్: కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ అన్నారు. పట్టణంలోని బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రేషన్ దుకాణాల ఖాళీల భర్తీ పారదర్శకంగా జరుగలేదని కొందరు బీఆర్ఎస్ నాయకులు కేకే మహేందర్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొందరు రాజకీయంగా ఎదుర్కొనలేక కేకే గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు వైద్య శివ ప్రసాద్, నీలి రవీందర్, కత్తెర దేవదాస్, వెంకటేశం, ఆడెపు జగన్, చేపూరి శ్రీనివాస్, చొప్పదండి ప్రమోద్, రాజు, భాస్కర్, పర్శరాములు, పాల్గొన్నారు.

ఏఎంసీ పాలకవర్గానికి సన్మానం


సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. చైర్మన్ సబేరా బేగం, వైస్ చైర్మన్ రాంరెడ్డిలతో పాటు డైరెక్టర్లను సన్మానించారు. రాష్ట్ర నాయకులు కనిమేని చక్రధర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ ఏలూరి రాజయ్య, నాయకులు మెండె శ్రీనివాస్, కృష్ణారెడ్డి, బండారు బాల్‌రెడ్డి, రాజు నాయక్, అంజిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.